


www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం
20 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## కొత్త పార్టీ పెడుతున్నా..

- తిరుమలలో విజయసాయి రెడ్డి కీలక ప్రకటన
- వైసీపీలోకి రీఎంట్రీపై ఊహాగానాలకు తెరదించిన విజయసాయి రెడ్డి
- సొంతంగా కొత్త రాజకీయ పార్టీ పెడుతున్నట్లు అధికారిక ప్రకటన
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రాజకీయ భవిష్యత్‌పై వ్యాఖ్యలు
- ఈ నెలలోనే విజయవాడలో పార్టీ ప్రణాళికను వెల్లడిస్తానని స్పష్టీకరణ



2లో



## ఎన్నికలకు సిద్ధంకండి..

- గెలుపే లక్ష్యంగా పని చేయండి: జగన్
- రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న జగన్
- రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా

## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సత్తా చాటాలి




- అవసరమైన ప్రచారం.. ఇతర సహకారానికి ముందుంటాం
- కీలకమైన రాష్ట్రాల్లో తెలంగాణ నేతలు అక్కడే మకాం వేసేందుకు సిద్ధం
- యువతకు మరింత చేరువయ్యేలా రాష్ట్రంలో ప్రత్యేక కార్యక్రమాలు
- సీడబ్ల్యూసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ: ఐదు రాష్ట్రాల్లో త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి సత్తా చాటాలని, అందుకు అవసరమైన అన్నిరకాల సహకారం అందించేందుకు తెలంగాణ




## రష్యాలో డ్రోన్ దాడి.. భారత వైద్య విద్యార్థికి గాయాలు

- రష్యాలోని ఉఫాలో డ్రోన్ దాడిలో భారత విద్యార్థికి గాయాలు
- బష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో చదువుతున్న బాధితుడు
- విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని ప్రకటించిన భారత ఎంబసీ

# గ్రూప్–1 పేపర్లు దిద్దింది ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు

- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- గత ప్రభుత్వంలో గ్రూప్-1 పరీక్షల్లో భారీ అక్రమాలు జరిగాయన్న సీఎం
- ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులతో జవాబు పత్రాలు దిద్దించారని ఆరోపణ
- కోర్టు ఆదేశాలను ధిక్కరించి ప్రైవేటు వ్యక్తులకు మూల్యాంకనం అప్పగించారని ఆగ్రహం
- సీఐడీ కస్టడీలో ఉన్న హాయ్‌లాండ్‌లో వాల్యుయేషన్ జరిపి అక్రమాలకు పాల్పడ్డారన్న సీఎం
- భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ

గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ గ్రూప్–1 నియామకాల్లో కనీవినీ ఎరుగని రీతిలో భారీ కుంభకోణం జరిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే ఉన్నతాధికారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన పరీక్షల జవాబు పత్రాలను ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులతో దిద్దించారని, ఇంతకంటే బరితెగింపు మరొకటి ఉండదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో నిబంధన 344 కింద బుధవారం జరిగిన చర్చలో చంద్రబాబు ఈ అక్రమాలపై సవివరంగా ప్రసంగించారు. 2018లో జారీ చేసిన గ్రూప్–1 నోటిఫికేషన్‌కు సంబంధించి జరిగిన మూల్యాంకన ప్రక్రియ మొత్తం అక్రమాలకు నిలయంగా మారిందని చంద్రబాబు పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించి, తప్పుడు అఫిడవిట్లు దాఖలు చేసి మరీ ప్రైవేటు వ్యక్తులకు

- మిగతా 2వ పేజీలో





## అసలేంటి సెక్షన్ 22ఏ పొరపాటు ఎలా జరిగింది?

- తెలంగాణలో వేలాది ప్రైవేట్ ఆస్తులు 22ఏ నిషేధిత జాబితాలో చేరిక
- రిజిస్ట్రేషన్లు, అమ్మకాలు నిలిచిపోవడంతో యజమానుల ఆందోళన
- అధికారుల తప్పిదమే కారణమని అంగీకరించిన ప్రభుత్వం
- సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష, దిద్దుబాటు చర్యలకు ఆదేశం
- మంత్రి రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాల డిమాండ్



2లో

## ప్రైవేటు వర్సిటీల ఏర్పాటు సులభతరం

- అసెంబ్లీలో సవరణ బిల్లు ప్రవేశపెట్టిన లోకేశ్
- ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై నిబంధనలను సరళతరం చేస్తూ అసెంబ్లీలో బిల్లు
- భూమి నిబంధన 50 నుంచి 10 ఎకరాలకు తగ్గింపు
- కనీస పెట్టుబడి నిబంధన తొలగింపు, ఎండోమెంట్ ఫీజు రూ. 5 కోట్లకు కుదింపు
- రాష్ట్రంలో 'విష్ణు మహిళా విశ్వవిద్యాలయం' ఏర్పాటుకు ఆమోదం
- 60 రోజుల్లోనే ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో ఆన్‌లైన్‌లో వర్సిటీలకు అనుమతులు

# రెండు చరణాలకే కట్టుబడతాం

- వందేమాతరం పూర్తిగా ఆలపించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించిన సీడబ్ల్యూసీ
- రామాలయంలో చందాచోరీ అంశంలో ప్రభుత్వానిదే జవాబుదారీ
- చైనా ఆక్రమణలపై సమాధానం చెప్పాలి
- విద్యార్థుల డిమాండ్లను ప్రభుత్వం తీర్చాల్సిందే
- పోటీ పరీక్షల విధానంలో సంస్కరణలపై కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాల నుంచి నివేదికలు
- మరిన్ని నగరాల్లో రాహుల్ 'ఛాత్రోంకీ గూంజ్'కార్యక్రమం
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు




న్యూఢిల్లీ: జాతీయగేయం వందేమాతరంను పూర్తిగా ఆలపించాలన్న మోదీ సర్కార్ కొత్త నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీ అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) తప్పుబట్టింది. మహాత్ముడు, నెహ్రూ, నేతాజీ, సర్దార్ పటేల్ తదితర దిగ్గజ నేతలు 1937లో చేసిన తీర్మానం మేరకే వందేమాతరం గేయంలో తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఈ మేరకు సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయం 'ఇందిరాభవన్'లో బుధవారం మధ్యాహ్నం పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఏకంగా నాలుగు గంటలకుపైగా సీడబ్ల్యూసీ భేటీ జరిగింది. సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతోపాటు అజయ్ మాకెన్, కేసీ వేణుగోపాల్, ప్రియాంకాగాంధీ, అంబికాసోనీ, ముకుల్ వాస్నిక్, జైరాం రమేశ్‌లతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి(తెలంగాణ), వీడీ సతీశన్(కేరళ), సుక్విందర్ సింగ్ సుఖూ(హిమాచల్ ప్రదేశ్), డీకే శివకుమార్(కర్ణాటక) పాల్గొన్నారు. తర్వాత సీడబ్ల్యూసీ నిర్ణయాలను కేసీ వేణుగోపాల్, జైరాంరమేశ్ మీడియాకు వెల్లడించారు. భేటీలో మొత్తం 88 మంది పాల్గొన్నారని 33 మంది మాట్లాడారని తెలిపారు. "వందేమాతరంలో తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని 1937 అక్టోబర్ 28న రవీంద్రనాథ్ ఠాకూర్



## ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య.. 27 సార్లు పొడిచారు: ఎస్పీ వెల్లడి

- జల్సాలు, డబ్బు కోసమే ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసుల వెల్లడి
- గతంలో మందలించడంతో ప్రిన్సిపల్‌పై కక్ష పెంచుకున్న నిందితుడు
- 70 సీసీ కెమెరాలు పరిశీలించి ఇద్దరు మైనర్లను అరెస్ట్ చేసిన పోలీసులు
- నిందితుల నుంచి రూ. 1.54 లక్షల నగదు, ఐఫోన్ స్వాధీనం

# మృత్యువులోనూ.. మరో ఇద్దరికి చూపు

## రోడ్డు ప్రమాదం లో మహేష్ మృతి

## నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు

## అభినందించిన గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 19

తాను మరణించినా అతని కళ్లు మాత్రం ఈ లోకంను చూస్తూనే ఉన్నాయి. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాడు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామానికి చెందిన అలకుంట మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. విషాద సమయంలోనూ మహేష్ కుటుంబ సభ్యులు గొప్ప మానవతా నిర్ణయం తీసుకున్నారు. మహేష్ తల్లిదండ్రులు అలకుంట పోచయ్య, లక్ష్మి, సోదరుడు సంతోష్ మహేష్ కళ్లను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. మహేష్ కళ్లను హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ నేత్ర ఆసుపత్రి వైద్య బృందం సేకరించింది. భౌతికంగా మన మధ్య లేకపోయినా మహేష్ కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగు ప్రసరించనుంది. అవయవదానం, నేత్రదానం మహాదానం అనే సందేశాన్ని మహేష్ కుటుంబ సభ్యులు తమ చేతల ద్వారా సమాజానికి చాటిచెప్పారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం పట్ల అవగాహన పెంచుకొని మరణాంతరం తమ కళ్ళను దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ నేత్రదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యుల సేవాభావాన్ని గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ రాజేష్, మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ, ఎస్సై సుధీర్ రావు, ఏఎస్సై దేవేందర్, ఫోరెన్సిక్ వైద్యులు శ్రీనివాస్, నరేష్, రాజలింగం, పాపయ్య తదితరులు కుటుంబాన్ని పరామర్శించి అభినందించారు.



# రాయికల్ లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ బైక్ ర్యాలీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 19

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవశీ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో విఘ్నేశ్వర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ మీదుగా గాంధీ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజు, ఉపాధ్యక్షులు సామల్ల కార్తీక్, ప్రధాన కార్యదర్శి కోరుకొండ శేఖర్, కోశాధికారి నాయిని శివకుమార్, సంయుక్త కార్యదర్శి అజయ్, నరేందర్, గుగ్గిళ్ల రాజు, సామల్ల వేణు, ఆడెపు సురేష్, రాములు, సామల్ల మహేష్, అరవింద్, కట్టెకొల రంజిత్, క్రాంతి,మనోజ్, విఘ్నేశ్వర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోటు బుక్కులు, కాలేజీ బ్యాగ్ లు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 19 జగిత్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ నందు మంగళవారం రోజున విద్యార్థులకు నోటుబుక్కులు, కాలేజీ బ్యాగ్ లు పంపిణీ, చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్బుక్కులు, యూనిఫామ్, షూస్, కాలేజీ బ్యాగ్ లు, ఉచిత భోజనం. ఇందులో భాగంగా ఈరోజు ప్రతి విద్యార్థికి 12 నోటు బుక్స్ అందించడం జరిగింది. వీటి విలువ సుమారు 650 రూపాయలు. ఇంతకుముందు ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రతి విద్యార్థికి అందించిన విషయం విధితమే మధ్యతరగతి, బీద తల్లిదండ్రులైన పిల్లలకు ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలను ఉచిత నోట్ బుక్కులను, కాలేజీ బ్యాగ్ లను పంపిణీ చేయడం జరుగుతుంది. రానున్న రెండు మూడు రోజుల్లో ప్రతి విద్యార్థికి కాలేజ్ బ్యాక్, షూస్ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ, అధ్యాపకులు నంచర్ల రాజేష్, సంతోష్, శ్రీనివాస్ మహేష్, రాజేందర్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనపై ముగ్గురిని బీజేపీ పార్టీ బాధ్యతల నుంచి తొలగింపు

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 19( వార్త మిర్రర్) భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖలో పార్టీ నిబంధనలు, క్రమశిక్షణ మరియు పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు పార్టీ దృష్టికి వచ్చిన నేపథ్యంలో, పార్టీ ప్రయోజనాలు, సంస్థాగత క్రమశిక్షణ మరియు ఐక్యతను దృష్టిలో ఉంచుకొని ముగ్గురు నాయకులను వారు నిర్వహిస్తున్న పార్టీ బాధ్యతల నుంచి తక్షణమే తొలగించినట్లు మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ తెలిపారు.

తొలగించబడిన వారు:

1. బండమీది కిరణ్ -- మండల ప్రధాన కార్యదర్శి
2. ఎలిజాల శ్రీను -- మండల ఉపాధ్యక్షులు
3. గుండె మల్లేష్ యాదవ్ -- శక్తి కేంద్ర ప్రముఖ్



భారతీయ జనతా పార్టీ
సంస్థాన్ నారాయణపురం మండల శాఖ
యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 508253

సుర్వి రాజు గౌడ్
అధ్యక్షులు
సెల్: 9666153456

పార్టీ బాధ్యతల నుండి తొలగింపు ఉత్తర్వులు
భారతీయ జనతా పార్టీ
సంస్థాన్ నారాయణపురం మండల శాఖ

విషయం: పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు పార్టీ బాధ్యతల నుండి తొలగింపు - ఉత్తర్వులు

1) శ్రీ బండమీది కిరణ్ గారు
మండల ప్రధాన కార్యదర్శి

2) శ్రీ ఎలిజాల శ్రీను గారు
మండల ఉపాధ్యక్షులు

3) శ్రీ గుండె మల్లేష్ యాదవ్ గారు
శక్తి కేంద్ర ప్రముఖ్

భారతీయ జనతా పార్టీ, సంస్థాన్ నారాయణపురం మండల శాఖలో మీరు నిర్వహిస్తున్న పార్టీ బాధ్యతలకు సంబంధించి పార్టీ నిబంధనలు, క్రమశిక్షణ మరియు పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు పార్టీ దృష్టికి వచ్చిన నేపథ్యంలో,పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన అంశాలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తూ, పార్టీ ప్రయోజనాలు, క్రమశిక్షణ మరియు సంస్థాగత ఐక్యతను దృష్టిలో ఉంచుకొని:

- శ్రీ బండమీది కిరణ్ గారిని మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుండి,
- శ్రీ ఎలిజాల శ్రీను గారిని మండల ఉపాధ్యక్షుల బాధ్యతల నుండి,
- శ్రీ గుండె మల్లేష్ యాదవ్ గారిని పార్టీ శక్తి కేంద్ర ప్రముఖ్ బాధ్యతల నుండి

జిల్లా పార్టీ ఆదేశానుసారం తక్షణమే తొలగిస్తున్నట్లు తెలియజేయడమైనది.

ఇకపై పైన పేర్కొన్న వ్యక్తులు సంబంధిత పార్టీ పదవులు/బాధ్యతలకు సంబంధించిన ఎటువంటి అధికారిక కార్యక్రమాలు,నిర్ణయాలు లేదా పార్టీ ప్రతినిధిత్వ కార్యక్రమాల్లో ఆయా పదవుల హోదాను ఉపయోగించరాదు.

ఈ ఉత్తర్వులు 19/08/2026 నుండి అమలులోకి వస్తాయి.

ఇట్లు,
సుర్వి రాజుగౌడ్
మండల అధ్యక్షులు
భారతీయ జనతా పార్టీ
సంస్థాన్ నారాయణపురం మండల శాఖ

తేదీ: 19/08/2026
స్థలం: సంస్థాన్ నారాయణపురం

జిల్లా పార్టీ ఆదేశానుసారం వీరిని సంబంధిత పార్టీ బాధ్యతల నుంచి 19/08/2026 నుంచి తక్షణమే తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

ఇకపై పై ముగ్గురు వ్యక్తులు తమకు కేటాయించిన పార్టీ పదవులు/బాధ్యతల హోదాను ఉపయోగించి ఎటువంటి అధికారిక పార్టీ కార్యక్రమాలు, నిర్ణయాలు లేదా పార్టీ ప్రతినిధిత్వ కార్యక్రమాల్లో పాల్గొనరాదని స్పష్టం చేశారు.పార్టీలో క్రమశిక్షణ, పార్టీ నిర్ణయాలకు విధేయత, సంస్థాగత ఐక్యతకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించే ఎలాంటి చర్యలను కూడా ఉపేక్షించబోమని బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ పేర్కొన్నారు.

# డాక్టర్ కపిల్ కుమార్ కు తన సేవల వార్త మిర్రర్ ప్రకటనల చిత్రమాలికను అందించిన- సీనియర్ జర్నలిస్ట్ గణేష్ సాగర్

### -మా సేవా కార్యక్రమాలను ఒక చిత్రమాలికలో చూపించడం ఆనందంగా ఉంది- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్




మన వార్తా మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సామాజికవేత్త, డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన సందర్భంగా సరిగమ ఫంక్షన్ హాల్ లో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలను వార్త మిర్రర్ దినపత్రికలో ప్రచురించిన చిత్రమాలిక ఫ్రేమ్ ను డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ కు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ గొల్లూరి గణేష్ సాగర్ జ్ఞాపకను అందుకున్న డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ మేము ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న మా సేవా కార్యక్రమాలను ఒక చిత్రమాలికలో చూపించి మా సేవలను మా ముందుంచి మమ్ములను ఆనందపరిచినందుకు అభినందిస్తున్నానని అన్నారు. సేవ చిత్రమాలిక జ్ఞాపకం చూసిన సేవా సమితి సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక ఎడిటర్ ఆలే భాస్కర్ పాల్గొన్నారు

# గణేష్ సాగర్ కు తన చిత్రపటాన్ని పెన్సిల్ ఆర్ట్ తో గీసిన చిత్రమాలికను అందించిన- పెన్సిల్ ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్- వారి మిత్ర బృందం

### -పెన్సిల్ ఆర్ట్ ద్వారా అద్భుతమైన చిత్రపటాలు గీయడం శ్రీనివాస్ ది గొప్ప కళ - గణేష్ సాగర్



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం సరిగమ ఫంక్షన్ హాల్ లో సీనియర్ జర్నలిస్టు గణేష్ సాగర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పెన్సిల్ ఆర్ట్ తో వేసిన తన చిత్రపటాన్ని అందించిన పెన్సిల్ ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్ వారి మిత్రులు హజార్ భాయ్, పాకం సతీష్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపెన్సిల్ ఆర్ట్ ద్వారా అద్భుతమైన చిత్రపటాలు గీయడం శ్రీనివాస్ ది ఒక గొప్ప కళ అని అన్నారు. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఇస్తే చాలు, అద్భుతమైన పెన్సిల్ స్కెచ్‌లు మరియు పోర్ట్రెయిట్స్ తయారు చేసే గొప్ప ఆర్టిస్ట్ శ్రీనివాస్ ఉన్నారు. గతంలో కూడా "కెసిఆర్" గద్దర్" కర్నే ప్రభాకర్" డాక్టర్ గాదరి కిషోర్ కుమార్" డాక్టర్ ర్యాకల శ్రీనివాస్" లాంటి ఎన్నో సామాజికవేత్తల, ప్రముఖుల చిత్రాలను పెన్సిల్ ఆర్ట్ తో వేసి అనేక వేదికల పైన సన్మానం పొందిన గొప్ప ఆర్టిస్ట్ మందుగల శ్రీనివాస్ అని అన్నారు

# అనాధ విద్యార్థుల, బంధుమిత్రుల, అతిధుల కోలాహలం మధ్య ఘనంగా డా, కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన వేడుకలు




### -అనాధ విద్యార్థుల, సమితి సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుక జరుపుకున్న- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

### -జన్మదిన వేడుక లో 130 మంది అనాధ, నిరుపేద విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ అందించిన- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

వనస్థలిపురం, పనామా సరిగమ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సంఘ సేవకర్త, సామాజికవేత్త, డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ 48వ జన్మదిన వేడుకలను కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి పలు అనాధ పాఠశాల విద్యార్థులు, బంధుమిత్రుల అతిథుల కోలాహలం మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ 12 సంవత్సరాలుగా అనాధలకు, అభాగ్యులకు, అనాధ పాఠశాల విద్యార్థులకు, ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, ఆధ్యాత్మికంగా ఆలయాల్లో సేవా కార్యక్రమాలు, గోమాత సేవా కార్యక్రమాలు, ఎన్నో కార్యక్రమాలను తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు, అవి హాజరైన అతిధులను ఆకట్టుకున్నవి

### జన్మదిన వేడుక లో 130 మంది అనాధ, నిరుపేద విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలో అందజేత.!

డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన వేడుక లో అనాధ పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు హాజరై డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూట ముప్పై మంది అనాధ నిరుపేద విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ అందించారు. విద్యార్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మానాన్న లేని మాకు అన్నీ తాననై మా కడుపు నింపుతున్నాడని జన్మదిన వేడుకల్లో తెలిపారు, మా తల్లిదండ్రులు లేని లోటు వారి సేవతో అన్ని మర్చిపోయి గొప్పగా చదువుతున్నామని తెలిపారు. వారి కోరిక మేరకు గొప్ప చదువులు చదివి ఉన్నతులుగా ఎదుగుతామని, కృష్ణ గోపాల్ సేవాసమితి కి పేరు తీసుకొస్తామని విద్యార్థులు తెలిపారు

### అగర్వాల్ జి నీ సేవకు నీ కందిన అవార్డులు చాలా చిన్నవి- నీ మనసు సేవ శిఖరం - అతిథులు వాక్య

డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జన్మదిన వేడుకకు హాజరైన అతిథులు మాట్లాడుతూ 12 సంవత్సరాల గా నిరంతరాయంగా నిరుపేదలకు, వృద్ధులకు, అనాధ విద్యార్థులకు, బస్తీ వాసులకు మీరు చేస్తున్న సేవలకు మీకు అందిన "అవార్డులు" చాలా చిన్నయని అన్నారు. ఈ అవార్డుల కంటే సేవ సంకల్పం ఉన్న మీ మనసు ఎంతో గొప్పదని వారిని కొనియాడారు. ఇప్పటికే మీరు చేస్తున్న సేవలకు మిమ్మల్ని భాగ్యనగరంలో ఎందరో నిన్ను ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలిపారు ఆయురారోగ్యాలతో ఉంటూ మీ సేవలను భాగ్యనగరం లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగ్యనగరంలోని ప్రముఖ పార్టీల నాయకులు, ప్రముఖ జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, సంఘ సేవకులు, బంధుమిత్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# అయ్యప్ప సొసైటీలో "సురక్షా కా తిరంగా" సైబర్ అవగాహన కార్యక్రమం.....

### యువతకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన డీసీపీ రితి రాజ్ ఐపీఎస్......

మాదాపూర్ వార్త మిర్రర్ :

తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్ష కా తిరంగా -- టువర్డ్స్ ఏ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ" నెలరోజుల సైబర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప సొసైటీలో సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది పిల్లలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.కూకట్‌పల్లి డీసీపీ శ్రీమతి రితిరాజ్, ఐపీఎస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించే సమయంలో అప్రమత్తత, జాగ్రత్తలు పాటించడం ఎంతో ముఖ్యమని ఆమె సూచించారు.





## సాక్షి జర్నలిస్టు వర్ధేల్లి వీరమల్లు గారి కుటుంబానికి అండగా నిలిచిన- మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామంలో తుంగతుర్తి మండల సాక్షి దినపత్రిక విలేకరి వర్ధేల్లి వీరమల్లు గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారిని పరామర్శించి, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, డయాలసిస్ చికిత్స కోసం ? 20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థికసాయం అందజేసి, వారి కుటుంబానికి అండగా నిలిచిన డా.గాదరి కిశోర్ కుమార్తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, విలేకర్లు,తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఎస్సై సీత పాండు

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 19( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అసోసియేషన్ మండల అధ్యక్షుడు గంగాపురం సాయి గౌడ్ అధ్యక్షత వహించారు. వేడుకల్లో భాగంగా కెమెరాను సృష్టించి, ఫోటోగ్రఫీ రంగానికి పునాది వేసిన పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎస్సై సీత పాండు జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వినోదానికే కాకుండా, నేర పరిశోధనలో, సమాజంలోని సంఘటనలను వెలుగులోకి తెచ్చేందుకు కెమెరా ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతోందని పేర్కొన్నారు.ఈ వేడుకలలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు పాలకూర్ల యాదయ్య గౌడ్, ఎస్.కే పాషా, మండల ప్రధాన కార్యదర్శి మందుగుల సాయి కిరణ్, మండల నాయకులు కొండ శ్రీకాంత్, చిలువేరు శంకర్, నీళ్ల రాజు, మొగుదాల ప్రదీప్, గడ్డం రాజు, బాకారం నాగార్జున, సోను తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన గోసంగి నాయకుల కు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 19

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ గోసంగి కుల అధ్యక్షులు అల్లే పురుషోత్తం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి, గోసంగి కుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కమిటీ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు నేరళ్ళ వినోద్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలమడుగు రమేష్, జిల్లా అధికార ప్రతినిధిగా మొలుగు వెంకటేష్ లను, రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం సంఘానికి నిస్వార్థంగా సేవ చేసి సంఘాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని నూతన నాయకులకు సలహాలు సూచన లు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాయికల్ పట్టణ గోసంగి కుల సభ్యులు, యూత్ అధ్యక్షులు కలమడుగు స్వామి, కేతం గంగరాజం, రామచంద్రం, నేరెళ్ల విజయ్, కలమడుగు పెద్ద నర్సయ్య, మల్లేష్, సంపతి గంగాధర్, సోరపాక రాజేశం, సందెల గణేష్, రాకేష్, సంపతి మధు కుమార్ (బన్ని ), మోనుగురి నరేష్, కాదాస్ అన్వేష్, కలమడుగు దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అంగడి రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నూతన శిలా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 19జగిత్యాల జిల్లా అల్లిపూర్ గ్రామంలో శ్రీ అంగడి రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నూతన శిలా ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి బిక్కనూర్ పీఠాధిపతి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్ పి చైర్మన్ దావా వసంత లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమీ వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, పాలక వర్గ సభ్యులు, అన్న దాన కమిటీ చైర్మన్ దాసారపు వేణు రావు, కమిటీ సభ్యులు, గుడి ఆనువంశిక సభ్యులు, స్థానిక నాయకులు ప్రజలు పెద్ద మొత్తం లో పాల్గొన్నారు

## సెప్టెంబర్ 9న చలో వరంగల్ ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేద్దాం..

### అసమానతలు లేని సమాజాన్ని నిర్మిద్దాం..

### జిల్లా ఇంచార్జి బిర్రు బిర్రు మహేందర్ మాదిగ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 19

ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండలం ఇంచార్జ్ బోయ లింగస్వామి మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి చౌటుప్పల్ మండల కమిటి సమావేశం చౌటుప్పల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, హాజరు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సెప్టెంబర్ 9న వరంగల్లో జరగబోయే జాతీయ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నూతన మండల కమిటీ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది అనంతరం ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ప్రకటించడం జరిగింది.నూతన మండల కమిటీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా చీమకంట్ల శ్రీనివాస్ మాదిగ,అధికార ప్రతినిధిగా బోయ నిరంజన్ మాదిగ,టౌన్ అధ్యక్షునిగా దోనకోండ కిరణ్ మాదిగ,అధికార ప్రతినిధి ఉపేందర్, మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షునిగా ముత్యాల గణేష్ మాదిగ, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఅనంతరం ఈ సందర్భంగా సమావేశన్నీ ఉద్దేశించి జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ ఫలాలు అందుకోవాలి సూచించారు, మాదిగ జాతి అన్ని రంగాల్లో ముందుకు తేవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ గారు 33సం" రాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు.ఎమ్మార్పీఎస్ లక్ష్యం అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమేనని అన్నారు మాదిగ జాతి హక్కులు కోసం ఆత్మగౌరం కోసం, శ్రమిస్తున్నారు ఆయన ఉద్యమానికి మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు అలాగే సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతన కార్యవర్గానికై నియామక పత్రాన్ని అందించారు. ఎమ్మార్పీఎస్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు మండల వ్యాప్తంగా అన్ని వర్గాలకు అండగా ఉండాలని కమిటి సభ్యులకు సూచించారు..ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచందర్, ఉదరి నరసింహ,ఊదరి వెంకటేష్ మహాజన్, కట్టెల లింగస్వామి,ఉదరి శ్యాంసుందర్, ఆరుట్ల లింగస్వామి,బోదుల లింగస్వామి,సుక్క కృష్ణ, ఎర్ర శంకర్, కుంటి గణేష్, ఉదరి రమేష్, దళిత రత్న అవార్డు గ్రహీత ఊదరి నరసింహ, బోయ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు..





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 19

దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఘనంగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అధ్యక్షులు సుక్క స్వామి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి కాదు...కెమెరా వెనుక నిలబడిఎంతోమంది జీవితాల్లో చిరునవ్వులను,జ్ఞాపకాలను బంధిస్తున్న ప్రతి ఫోటోగ్రాఫర్ కు హృదయపూర్వకశుభాకాంక్షలు.జ్ఞాపకాలను సజీవంగా నిలిపే ఒక అద్భుతమైన కళ. కళను గౌరవిద్దాం ఫోటోగ్రాఫర్‌ను గౌరవిద్దాం. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు బెడ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కాటం రాజు, జిల్లా సలహాదారుడు విశ్వనాథ్ చంద్రశేఖర్,జిల్లా గౌరవ సలహాదారుడు రవీందర్, చౌటుప్పల్ మాజీ అధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు చింతల గణేష్, కందగట్ల కృష్ణ, మెట్టు రామచంద్ర రెడ్డి, జక్కా చలమందరెడ్డి, చౌటుప్పల్ మండలం ప్రధాన కార్యదర్శి వనం రుషి, కోశాధికారి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్ర శివ, వరికుప్పల మహేష్, పల్లెర్ల సుజిక్, ప్రచార కార్యదర్శి పగడాల శంకర్, కార్యవర్గ సభ్యులు మలిగే రవి, పగిళ్ల మహేష్, దాకోజి నాని, జాజుల రామకృష్ణ, పెదకంటి నాగేందర్, సంతోష్, ప్రవీణ్, రమేష్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు..




## ఆర్టీఐ దరఖాస్తుల వల్లనే ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఆగిపోయాయా...?

### బుగ్గారం లబ్ధిదారుల్లో భయాందోళనలు తొలగించాలి

### తక్షణమే అధికారిక ప్రకటన జారీ చేయాలి

### ఎంపిడివో కు సీనియర్ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 19

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామంలో ఆర్టీఐ దరఖాస్తుల కారణంగానే 40 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రావాల్సిన బిల్లులు నిలిచిపోయాయని కొన్ని దినపత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతూ సీనియర్ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి బుధవారం బుగ్గారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కోరుతూ ఆ కార్యాలయంలో ఎంపివో బింగి సురేష్ కు వినతిపత్రం అందజేశారు. ఆర్టీఐ దరఖాస్తుల వల్లే ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ఆగిపోయాయనే ప్రచారం వాస్తవమా..., కాదా... అనే విషయంపై అధికారికంగా తక్షణమే స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. ముఖ్యంగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు బహిరంగ ప్రకటనతో పాటు లిఖితపూర్వకంగా కూడా బుగ్గారం లబ్దిదారులకు పూర్తి వివరంగా తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఆర్టీఐ దరఖాస్తుల కారణంగానే బిల్లులు నిలిచిపోయినట్లయితే, అందుకు సంబంధించిన పూర్తి వివరాలను కూడా ప్రజలకు బహిర్గతం చేయాలని చుక్క గంగారెడ్డి కోరారు. అదే సమయంలో ఈ ప్రచారాలు అసత్యమైనవిగా తేలితే..., వాటిని ఎవరు, ఏ ఉద్దేశంతో ప్రచారం చేశారో గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొంతమంది వ్యక్తులు వారి స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం, వారిపై ఉన్న ఆరోపణలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలను కప్పిపుచ్చుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఉపయోగించుకుంటు న్నారనే సమాచారం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆర్టీఐ కార్యకర్తల వల్లే తమ బిల్లులు రావడం లేదంటూ లబ్ధిదారుల్లో అపోహలు కల్పించి, వారిని ఆర్టీఐ కార్యకర్తలు, ఉద్యోగులు, అధికారుల పైకి వెళ్లే విధంగా రెచ్చగొడుతున్నారనే అంశాన్ని కూడా పరిశీలించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని చుక్క గంగారెడ్డి కోరారు. అసత్య ప్రచారాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులను గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఇకపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన బుగ్గారం ఎంపిడివో యం.సుమంత్ ను కోరారు.

## హనుమాన్ నగర్ అమ్మవారి ఊరేగింపు ఘన విజయం

### .....శ్రీరాం వెంకట్‌ను ఘనంగా సన్మానించిన నిర్వాహకులు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 19: తార్నాక హనుమాన్ నగర్‌లో నిర్వహించిన అమ్మవారి మహా ఊరేగింపు భక్తిశ్రద్ధలు, సంప్రదాయ వైభవంతో ఘనంగా జరిగింది. భారీగా తరలివచ్చిన భక్తులతో హనుమాన్ నగర్ భక్తి, ఉత్సాహంతో మార్మోగింది. బ్యాండ్ మేళాలు, బాణసంచా, భక్తుల జయజయధ్వానాల మధ్య ఊరేగింపు వైభవంగా సాగింది. మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు భారత్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమ విజయానంతరం హనుమాన్ నగర్‌కు చెందిన నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజలు బీజేపీ నాయకుడు శ్రీరాం వెంకట్ నివాసానికి వెళ్లి ఆయనను ఘనంగా సన్మానించారు. వేడుక విజయవంతం కావడంలో భాగస్వామిగా నిలిచినందుకు అభినందనలు తెలిపారు. ప్రజలు స్వయంగా ఇంటికి వచ్చి సన్మానించడం తనకు ఎంతో ఆనందాన్ని, ఆత్మీయతను కలిగించిందని శ్రీరాం వెంకట్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఈ గౌరవం నాది మాత్రమే కాదు.. కార్యక్రమం విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిదీ. తార్నాకలో ప్రతి పండుగ ప్రజలందరినీ ఐక్యం చేసే వేదికగా నిలవాలి. కాలనీలు వేరైనా మనసులు ఒక్కటే. ప్రజల ఐక్యత, పరస్పర సహకారమే తార్నాక బలం" అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో హనుమాన్ నగర్, తార్నాక ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమ విజయానికి కృషి చేసిన కృష్ణ గౌడ్, అర్జున్, ప్రశాంత్, బాబూజీ, నర్సింగ్, సాయి కుమార్, రఘు, అజయ్, విల్సన్, నవదీప్‌లను శ్రీరాం వెంకట్ అభినందించారు.

## ఐహెచ్ఆర్సీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కృష్ణవేణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 19: లాలాపేట సాయినగర్‌కు చెందిన స్టాలిన్ కృష్ణవేణి అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఐహెచ్ఆర్సీ) తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఇటీవల సంస్థ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐహెచ్ఆర్సీ జాతీయ అధ్యక్షుడు షేక్ గౌస్, రాష్ట్ర చైర్మన్ సామ రామ్మోహన్ ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సోల మోన్ జాబ్స్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నగేష్, వనజ, శ్రీకాంత్, దీప్తిప్రియ, జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..

వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు



వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?

రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను





కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు.

# పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు!



విదేశాల నుంచి వచ్చిన ఓ వృద్ధ దంపతులు వర్చువల్ అరెస్ట్ స్కామ్‌కు గురై రూ.1.4 కోట్లు కోల్పోయారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని నమ్మించి, పిల్లల ప్రైవేట్ వీడియోలు, మనీలాండరింగ్ ఆరోపణలతో బెదిరించారు. కేరళలో జరిగిన ఈ భారీ సైబర్ మోసంలో, బాధితులను బెయిల్ కోసం డబ్బులు బదిలీ చేయాలని బలవంతం చేశారు. పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు! విదేశాల నుంచి వయసు మళ్లిన భార్యాభర్తలు ఇటీవలె ఇండియాకు వచ్చారు. వారు వచ్చిన కొన్ని రోజులకే వారికి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామంటూ.. మీ పిల్లల ప్రైవేట్ వీడియోలు ఉన్నాయని, అలాగే మీ భార్య పేరుతో రిజిస్టర్ అయిన ఓ ఫోన్ నంబర్‌తో సైబర్ క్రైమ్ జరుగుతుందంటూ భయపెట్టారు. దీంతో హడలిపోయిన ఆ వృద్ధ దంపతులకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. తమకు ఫోన్ చేసిన వాళ్లు ఏం చెబితే అది చేసుకుంటూ పోయారు. అలా ఏకంగా రూ.1.4 కోట్లు నష్టపోయారు.ఈ మోసం కేరళలోని కేరళలోని పతనంతిట్టలో చోటు చేసుకుంది. వర్చువల్ అరెస్ట్ పేరుతో ఈ భారీ మోసం జరిగింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. మల్లపల్లిలోని కిజక్కేల్ హౌస్‌కు చెందిన డేవిడ్ పి.మాథ్యూ, అతని భార్య షిర్లీ ఇటీవలె అబుదాబి నుంచి వచ్చారు. ఈ క్రమంలోనే వారికి ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులం అంటూ మోసగాళ్ళు ఫోన్ చేశారు. మీ పిల్లల అశ్లీలత, మనీలాండరింగ్ వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నారని ఆరోపించారు.షిర్లీ పేరు మీద రిజిస్టర్ అయిన ఫోన్ నంబర్ ద్వారా అభ్యంతరకరమైన కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నారని, చెంబూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పి మోసగాళు ్ళ ఆ జంటను బెదిరించారు. వెంటనే బెయిల్ డబ్బును బదిలీ చేయకపోతే, అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులో వారు ఇప్పుడు “వర్చువల్ అరెస్ట్”లో ఉన్నందున, ఎవరితోనూ మాట్లాడవద్దని నమ్మించారు. వ్యాపారవేత్త నరేష్ గోయల్ కు సంబంధించిన బ్యాంకు ఖాతా నుంచి షిర్లీ ఖాతా కింద రూ.20 లక్షలు బదిలీ అయ్యాయని, సీబీఐ, ఈడీ వారి లావాదేవీలను పర్యవేక్షిస్తున్నాయని మరో వ్యక్తి ఫిర్యాదు చేయడంతో వారి భయాన్ని మరింత పెంచింది.

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..? లాభ, నష్టాలు ఇవే..




క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం.ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.

### సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం

బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషసన్ రేషియా పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియా 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

### నష్టాలు ఇవే

బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

# తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..



మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి తెచ్చింది.ఇయర్స్ బడ్స్‌ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్‌హైజర్ అనే కంపెనీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్‌లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్‌గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్ బడ్స్‌ను ప్రవేశపెట్టారు.